# అలోలా దివ్య రెడ్డి

## బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ - స్టార్టప్

గంగిగోవుపాలు గరిటడైన చాలు కడివెడైన నేమి ఖరముపాలు అన్న వేమన శతకానికి సరిగ్గా సరిపోతుందామె.. ఎందుకుంటే జీవాన్ని నింపాల్సిన జలాలు గరలాన్ని నింపుతున్న తరుణంలో... పౌష్టిహారం అందించాల్సిన పాలు విషతుల్యం అవుతున్నాయని గ్రహించింది... కల్తీ పాల  కాటుకు బలవుతున్న పిల్లలకు స్వచ్ఛమైన పాలందించాలనే సంకల్పమే ఆమెను ముందుకు నడిపింది...అదే తపన ఇవాళ వేలాది మంది పిల్లలకు స్వచ్ఛమైన పాలందించగలుగుతోంది. తానే గుజరాత్‌వెళ్ళి ఆవులను తీసుకువచ్చి ఫాంహౌస్‌ను నిర్వహిస్తు పలువురికి ఆదర్శప్రాయంగా నిలుస్తోంది...అంతేకాదు రైతు కుటుంబంలో ఒక్కటిగా భావించే ఆవుకు మళ్ళీ వైభవం తీసుకువచ్చేందుకు కృష్టి చేస్తోంది...ఆమే అల్లోల దివ్యా రెడ్డి... JNTU లో ఇంజనీరింగ్ పట్టుభద్రురాలైన దివ్యా...విదేశాల్లో స్థిరపడాలనుకుంది... కానీ పెళ్ళి అవడం ఆతరువాత ఇద్దరు పిల్లల ఆలనా పాలనే ఆమె చూసుకోవడం కొంత బరువైన బాధ్యతే అయినా..తన లక్ష్యం మందు ఆ బాధ్యత చిన్నదిగా అనిపించింది.... క్లిమామ్‌వెల్‌నెస్‌అండ్‌ఫార్మ్స్‌ను స్థాపించి సక్సెస్‌ఫుల్‌ఎంటర్‌ప్రెన్యూర్‌గా తన ప్రస్థానం కొనసాగిస్తుంది..ఆమే మన సాక్షి స్టార్టప్ విభాగంలో బిజినెస్ పర్సన్ ఆఫ్ ది ఇయర్ సత్కరిస్తోంది సాక్షి.